## క్లుప్తంగా

### మొక్కలతో మానవాళి వికాసం



కోరుకొండలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: మానవాళి వికాసానికి మొక్కలు దోహదపడతాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయం వద్ద, గ్రామ శివారులోని పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, సంరక్షించాలన్నారు. తన తండ్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతి సందర్భంగా గతంలో నియోజకవర్గంలో వేలాది మొక్కలను నాటామన్నారు. అదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు.

### స్పందనకు ఒక్క అర్జీ

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఒక్క అర్జీ వచ్చింది. పశువులు వచ్చి తమ పంటలను ధ్వంసం చేశాయని, సంబంధిత రైతులను పిలిపించి వారి పశువులను పంటపొలాల్లోకి రాకుండా కట్టడి చేయాలని సీతానగరానికి రైతు ఫిర్యాదు అందజేశారు.

### బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం



బాలుడి తండ్రికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గోకవరం: మండలంలోని తంటికొండలో బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడి వైద్యానికి గోకవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 1992–97 బ్యాచ్ విద్యార్థులు రూ.28 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని సోమవారం తంటికొండలో బాలుడి తండ్రి మారిశెట్టి శ్రీనుకి అందజేశారు. బాలుడు వైద్యానికి సుమారు రూ.8 లక్షలు వరకూ ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బద్దిరెడ్డి అచ్చన్నదొర, పంపన ధర్మరాజు, ముగడా వీరబాబు, నారా అమ్మనరాజా, నెల్లి దుర్గారావు, ముత్తా నాగేశ్వరరావు, మన్నే వెంకటకృష్ణ, దాసరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

### పేకాట శిబిరంపై దాడి

రాజానగరం: లాలాచెరువు శివారు ఆటోనగర్‌లో పేకాట ఆడుతున్న 12 మందిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.34,600 స్వాధీనపర్చుకున్నారు. నిందితులందరూ అదే ఏరియాలో పనిచేసే మెకానిక్‌లుగా గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉందని స్థానిక సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

### సీఎస్ ఆర్‌ఎంఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పద్మశ్రీ



పద్మశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బాల

అనపర్తి: స్థానిక ఏరియా ఆసుపత్రి సీఎస్ ఆర్‌ఎంఓ(సివిల్ సర్జన్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్)గా డాక్టర్ పద్మశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించినట్టు ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి తెలిపారు. డాక్టర్ పద్మశ్రీ అనకాపల్లి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం నుంచి బదిలీపై అనపర్తి వచ్చారు. ఈ సందర్భంగా పద్మశ్రీని ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### రీ సర్వే వేగవంతం చేయాలి

పెదపూడి: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ టి.సుభాష్ తెలిపారు. ఏపీత్రయం, రామేశ్వరం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అధికారులు రీసర్వే చేపట్టాలన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ప్రక్రియతో పరిష్కారం లభిస్తుందన్నారు. రీసర్వే లో డేటా ఎంట్రీ త్వరగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ సత్యనారాయణమూర్తి, ఆర్ఐ త్రివేణి, వీఆర్వోలు గొల్లపల్లి అంజిబాబు, కరెడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

- వైభవంగా కోటి కుంకుమార్చన
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నిర్వహణ
- నియోజకవర్గంలోని 110 దేవాలయాల్లో కార్యక్రమం



సూర్యారావుపేటలోని కనకదుర్గమ్మ ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు



సీతానగరం విష్ణాలయంలో పూజలను పర్యవేక్షిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి

రాజానగరం: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా దంపతుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 110 దేవాలయాలలో సోమవారం దశ సహస్ర సువాసిని స్వహస్తేతి కోటి కుంకుమార్చనలు వైభవంగా జరిగాయి. అన్ని గ్రామాల్లో వేలమంది మహిళలతో పురోహితులు కుంకుమార్చనలు చేయించారు. జాతీయ రహదారిపై సూర్యారావుపేట జంక్షన్‌లోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు పాల్గొన్నారు. అనంతరం రాజానగరంలో గ్రామదేవతలు ముత్యాలమ్మ, గోగులమ్మ, నూకాలమ్మ ఆలయాల్లో జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధితో పాటు నియోజకవర్గంలో ప్రజలందరూ ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలనే సంకల్పంతో నాగ పంచమి, మానసాదేవి జయంతిని పురస్కరించుకుని లలితాదేవి, మానసాదేవి అమ్మవార్లకు కోటి కుంకుమార్చన కార్యక్రమం చేపట్టామన్నారు. తన మాతృమూర్తి జక్కంపూడి విజయలక్ష్మి పర్యవేక్షణలో నియోజకవర్గంలోని దేవతామూర్తుల ఆలయాలలో ఈ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, స్థానిక నాయకులు వాగ్రేవు శ్రీనివాస కుమార్, ప్రగడ చక్రి, ఇలపకుర్తి కామేశ్వరరావు, సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉపసర్పంచ్ కొల్లి వీర్రాజు, సంగీత ప్రసాద్, నీలపాల శివరామకృష్ణ, నాగ త్రిమూర్తులు పాల్గొన్నారు.

**సీతానగరం మండలంలో..**

సీతానగరం: మండలంలోని పలు ఆలయాల్లో కోటి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఉమ్మడి జిల్లాల పార్టీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జక్కంపూడి విజయలక్ష్మి పర్యవేక్షించారు. సీతానగరంలోని సత్యభామ, రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామిరి ఆలయంలో జరిగిన సామూహిక పూజలో సుమారు 50 మంది దంపతులు



కోరుకొండలో కోటి కుంకుమార్చన

పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, పార్టీ నాయకులు వలవల వెంకట్రాజు, ద్వారంపూడి రామకృష్ణ, బాబు నాగేశ్వరరావు, వలవల సత్తిబాబు, మట్ట మునియ్య, వలవల కొండల రాయుడు, కాండ్రు వీరన్న, ఈత గణేష్, వీరబాబు, తోరం బ్రహ్మాజీ తదితరులు జక్కంపూడి విజయలక్ష్మిని సన్మానించారు. ఉండేశ్వరపురం, మిర్తిపాడు, బొబ్బిల్లంక, ములకల్లంక, జాలిమూడి, కాటవరం, మునికూడలి, వెదుళ్లపల్లి, ఇనుగంటివారిపేట, ముగ్గళ్ల, రఘుదేవపురం, కూనవరం, చీపురపల్లి, నాగంపల్లి, చినకొండేపూడి, సీతానగరం, సింగవరం, రామచంద్రపురం, వంగలపూడి, పురుషోత్తపట్నం గ్రామాల్లోని పూజలు జరిగాయి.

**కోరుకొండ మండలంలో..**

మధురపూడి: కోరుకొండలోని భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. పెద్దసంఖ్యలో దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వరలక్ష్మీదేవి, లలితా దేవి అర్చనలు జరిగాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి రాజశ్రీ పాల్గొన్నారు.

### వేధిస్తున్న భర్తపై కేసు

బిక్కవోలు: భర్త వేధింపులకు గురిచేస్తున్నాడంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బలభద్రపురం గ్రామానికి చెందిన కస్తూరి వెంకటలక్ష్మి, సింహాచలంలకు 14 ఏళ్ల క్రితం వివాహమైంది. సింహాచలం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను చాలా మందితో శారీరక సంబంధాలు పెట్టుకుని భార్యను మానసికంగా, శారీరకంగా వేధింపు చేస్తున్నాడు. అతనికి అత్త, మామాతో పాటు మరిది, ఆడపడుచు కూడా సహకారిస్తున్నరని వెంటకలక్ష్మి తెలిపారు. దీనిపై ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

ప్రకాశం నగర్: విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచిత వ్యక్తులు పెడుతున్న ప్రలోభాలకు లోనుకాకూడదని దిశ పోలీస్ స్టేషన్ సీఐ రమణమ్మ, హెడ్ కానిస్టేబుల్ ఆలీ సూచించారు. స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మూడో రోజు దీక్షారంభ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థినులకు ఇండక్షన్ ప్రోగ్రామ్ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న దీక్షారంభ్ కో ఆర్డినేటర్, సంస్కృతశాఖాధిపతి పి.శ్రీవల్లి, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ బి.అనురాధ, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.సునీతను అభినందించారు.

# ద్విచక్ర వాహన దొంగల అరెస్టు



పట్టుబడిన ద్విచక్రవాహనాలను మీడియాకు చూపుతున్న డీఎస్పీ కిషోర్ కుమార్

బిక్కవోలు: పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న ముగ్గురిని బిక్కవోలు పోలీసులు అరెస్టు చేశారు. రాజమహేంద్రవరం తూర్పు మండలం డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విలేకర్లకు ఈ వివరాలు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బిక్కవోలు ఎస్సై పి.బుజ్జిబాబు సోమవారం ఉదయం ఆరు గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో స్కూటర్‌పై ముగ్గురు వ్యక్తులు జి.మామిడాడ వైపు నుంచి బిక్కవోలు వస్తున్నారు. పోలీసులను చూసి పరారయ్యేందుకు వారు ప్రయత్నించారు. అది గమనించిన ఎస్సై బుజ్జిబాబు ఆ ముగ్గురినీ పట్టుకున్నారు. వారిని తాళ్లరేవు మండలం ఏటిమొగ గ్రామానికి చెందిన సంగాడి కిషోర్, కాకినాడ జగన్నాథపురానికి చెందిన గరికిన రాజేష్, కాకినాడ గోలీలపేటకు చెందిన చొక్కాకుల శశిప్రీతమ్‌గా గుర్తించారు. ఈ ముగ్గురూ ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్నట్టు పోలీసు విచారణలో నిర్ధారణ అయ్యింది. బలభద్రపురం, రాజమహేంద్రవరం, కాకినాడతో పాటు వివిధ గ్రామాల్లో వారు చోరీ చేసిన 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని పట్టుకున్న ఎస్సై బుజ్జిబాబు, సిబ్బందిని డీఎస్పీ కిషోర్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

- జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు
- వాడీవేడిగా మండల సమావేశం



మండల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు

రంగంపేట: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశాని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అధికారులు అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లమిల్లి, కోటపాడు, వీరంపాలెం, వడిశలేరు, వెంకటాపురం తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఆ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచులు నల్లా పద్మ, ముంగి గంగరాజు, ఎంపీటీసీ సుంకర అప్పారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, వాటర్ సదుపాయం కల్పించాలని అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు సూచించారు. కోటపాడు గ్రామంలో నెలకొన్న సమస్యలను మండల పరిషత్ విప్ సుంకర అప్పారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. పెదరాయవరంలో జోరుగా సాగుతున్న సారాను అరికట్టాలని, శాశ్వత చర్యలు తీసుకోవాలని అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందు ఎస్ఈబీ సీఐ వెంకటలక్ష్మిని కోరారు. కొందరు అధికారులు ప్రజా ప్రతినిధులపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారని పద్ధతి మార్చుకోవాలన్నారు.

**దుమ్మా కొట్టిన అధికారులకు నోటీసులు**

మండల సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు దుమ్మా కొట్టారు. వీరందరికీ నోటీసులు జారీ చేస్తామని, కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ రాంబాబు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు మట్టా శ్రీను, రాయుడు రాంబాబు, తహసీల్దార్ ఎం.దొరకయ్య, ఎంపీడీఓ బి. శ్రీరామరాజు, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు, చేనేత విభాగాల అధ్యక్షుడు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పాలాటి నాగేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలతోనే గుర్తింపు



ఎంపీడీవో రమేష్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

పెదపూడి: విధి నిర్వహణలో నిస్వార్థ సేవలందించేవారు మంచి గుర్తింపు పొందుతారని దోమాడ గ్రామ సర్పంచి మీనవల్లి శారదదేవి అన్నారు. స్థానిక సచివాలయం వద్ద సోమవారం ఉత్తమ సేవ అవార్డులు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పొందిన ముగ్గురి ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. ఈ నెల 15న విజయవాడలో రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎస్.వీ.వీ.ఎస్.కృష్ణారెడ్డి, కాకినాడ జిల్లా పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లాలోనే ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకుడిగా దేవగుప్తాపు శ్రీను, ఉత్తమ గ్రామ పశువైద్య సహాయకుడిగా జే.ప్రసన్నకుమార్ అవార్డులు పొందారు. ఈ ముగ్గురు ఒకే గ్రామం కావడం విశేషం. వారికి సర్పంచి శారదదేవి ఆమె భర్త సత్తిబాబు శాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఉప సర్పంచి జి.అనతలక్ష్మి, డీడీఓ బి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

**ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం**

సీతానగరం: మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ, కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా ఈనెల 15న అవార్డులు అందుకున్న ఎంపీడీవో కె.రమేష్, ఈవోపీఆర్డీ కేవీఎస్ఎస్ఎన్ మూర్తిని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మండల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఏవో గోపాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ భరణి కుమార్, టైపిస్ట్ సతీష్, పంచాయతీ కార్యదర్శులు సుజాత, విఠల్, రజాక్, మునిదీప్తి పాల్గొన్నారు.

# సొంత భవనాలతో మెరుగైన సేవలు



సచివాలయం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వర్, ఆకుల వీర్రాజు, సత్యనారాయణ

రాజమహేంద్రవరం రూరల్: గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ వెల్నెస్ సెంటర్లకు సొంత భవనాలు సమకూరడంతో, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వెంకటనగరంలోని సచివాలయం, రైతుభరోసాకేంద్రాలను, తొర్రేడు సచివాలయం –1, 2లలో గ్రామసచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ భవనాలను సోమవారం డీసీసీబీ చైర్మన్ ఆకులవీర్రాజు, పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పులూరి సత్యనారాయణతో కలిసి ఆయన ప్రారంభించారు. తొర్రేడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో చందన నాగేశ్వర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పులూరి సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట సంతోషాలు వెల్లివెరిస్తున్నాయన్నారు. అనంతరం కౌలురైతులకు సాగుదారుకార్డులను చందన నాగేశ్వర్, ఆకుల వీర్రాజు, ఉప్పులూరి చేతుల మీదుగా అందజేశారు. మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి కేశవ రామారావు, తొర్రేడు సొసైటీ అధ్యక్షుడు చిట్టూరి వెంకటరావు, పర్సన్లు దండమూడి అర్జునరావు, గద్దే సుబ్బారావు, కాతేరు సొసైటీ అధ్యక్షుడు ఆచంట కల్యాణ్, పార్టీ నాయకులు ఉప్పులూరి రాము పాల్గొన్నారు.